కళారహస్యం

వల్లంపాటి వెంకటసుబ్బయ్య

"అప్పులు చెయ్యడం ఒక కళ" అనేవా రెవరో! కానీ ఆ కళను సశాస్త్రీయంగా అభివృద్ధిచేసుకోలేకపోయినందుకు మనం కించిత్తు కించపడడం సహజం. సంగీతం నాట్యంలాంటి కళలమీద మోపెడు గ్రంథాలున్నాయిగదా! అప్పులు చేయడం కళని ఒప్పుకున్నప్పుడు ఆ కళమీద 'అథారిటీ' అవదగ్గ ఒక్క శాస్త్రీయగ్రంథం లేదన్న బాధ కలుగుతుంది. ఏ తత్ కళమీద మానవుని పరిశోధన 1. డబ్బువున్న వాణ్ణే అడగాలి. 2. ఇచ్చేవాణ్ణే అడగాలి అన్న రెండు సూత్రాలవద్దనే ఆగిపోవడం చూస్తే యీకళ పట్ల జరిగిన నిరాదరణకు నా గుండె చెరువయిపోతోంది. ఏ కళాస్రష్టయినా యీ మహాకార్యానికి పూనుకోరాదా అనిపిస్తుంది. ఎవరైనా ఒక మహానుభావుడు ఒక మహాగ్రంథాన్ని రచించి శాస్త్రీయంగా కళారాధన చేస్తున్న ప్రారంభకుల్ని ఆదుకోరాదా!.

మాటవరసకు చూడండి, నేనూ, శంకరం ఒకే ఆఫీసులో వుద్యోగం చేస్తున్నాం. అంటే మా యిద్దరి స్థాయి ఒకటేనన్న మాట! వాడు—ఆ శంకరం బగు లడిగితే ఎవరు గానీ బదులు చెప్పరు. కానీ నేను అడుగుదామని వెళ్ళగానే, నే నడక్కముందే వారే అడిగేసి నేను అడక్కుండా చేసుకుంటారు.

శంకరం "ఏదీ బ్రదర్! ఓ పాతికరూపాయిలిలా ఇవ్వు, ఎల్లుండి ఇస్తాను" అనగానే, వాడికి అప్పు ఇవ్వడం ఒకగొప్ప అనుకొని అందరూ ఇస్తారు వాడికి.

నాకొక పదిరూపాయలు అవసరం వచ్చింది. చాల తొందరగా కావాలి. ఎవర్నడిగేది? ఎవరిస్తారు? 'డబ్బున్న వాణ్ణే అడగాలి' అని నిర్దేశించిన మహానుభావుడు, అతడిలా వుంటాడని వర్ణించి చెప్పకూడదూ? అతగాణ్ని పోల్చుకోవడం యీ 1959 వ సంవత్సరంలో సాధ్యమా?

ఏమయినాసరే వెంకటేశాన్ని అడగాలనుకున్నాను. వెంకటేశం మా సెక్షన్ హెడ్డు. అతడు డబ్బున్న వాడిలా డాబున్న వాడుగాక, డబ్బున్నవాడు, అప్పుడప్పుడూ శంకరానికి అప్పులిచ్చేవాడు. కాబట్టి అతణ్ణే అడగాలనుకున్నాను.

నేను వెంకటేశం ఇల్లు చేరేసరికి అతడు ఒకానొక సినిమా మాగజైను చదవడంలో నిమగ్నుడై వున్నాడు. కాబట్టి అతని మానసిక ఉష్ణోగ్రత "నార్మల్"లోనే వుండ వచ్చునన్న ఆశ కలిగింది.

"హల్లో! ఏమిటండీ ఇంత హఠాత్తుగా మా గృహం పావనం చేశారు," అన్నాడు వెంకటేశం టేబిలుమీదున్న పర్సుమీద పుస్తకం మూసిపెడుతూ.

"కాస్త పనివుండి వచ్చాను," అన్నాను.

"ఏమిటండీ?" అన్నాడు పుస్తకాన్ని పర్సుతోబాటు అందుకుంటూ.

"ఏమీలేదు...చిన్నపనే! ఒక పది రూపాయలు కావాలి. ఫస్టున యిచ్చేస్తాను," అన్నాను.

వెంకటేశం ముఖంలో జాలిలాంటిదేదో కనిపించింది ఆ జాలిని చూడగానే నాలో ఆశ చిగురించింది. "అయ్యో! ఏ నాడూ అడగని మీరు అడిగిన యీనాడు నావద్ద లేకపోయిందే!" అన్నాడు వెంకటేశం.

నా ఆశ పేరాస అని తేలిపోయింది. నాలో నిరాశ ఆవరించుకొంది. అది నరనరాలలో దూరి గందరగోళం చేసింది. ఆ సమయంలో అప్పులుచేసే కళా రహస్యాన్ని జీర్ణించుకున్నందుకు నాలో నాకు తాడెత్తు గర్వం కలిగినట్లుకూడా జ్ఞాపకం. అనగా డబ్బుగలవాణ్ణి యిట్టే పోల్చేశాను. కానీ అతగాడు నన్ను అనుగ్రహించలేదు. కాబట్టి యీ కళలో రెండవభాగమయిన 'యిచ్చే వాణ్ణే అడగటం' అన్నదే నేనిక సాధించవలసిన సమస్య.

"వెంకటేశం డబ్బుండి కూడా యివ్వని వాడు," అనలేదుగానీ అనుకుంటూ బయటపడ్డాను.

ఉషారుగా పూరికెళ్దామని ప్రయత్నించి విఫలుణ్ణయి వుసూరుమంటూ రూము చేరాను.

రెండవ దినం మధ్యాహ్నం "లంచ్ టైం"లో క్రమ్ తాగి వేపచెట్టుక్రింద కూర్చున్నాను. అంతలో శంకరం ప్రవేశించాడు. వాడు కనపడగానే వాణ్ణి నమలకుండా పెప్పర్ మెంట్ లా చప్పరించేయాలన్నంత కోపం వచ్చింది. అప్పులు చేయడంలో వాడికి గొప్ప పాండిత్యం వుంది కదా! ఆ పాండిత్యాన్ని నాకు కొస్త ప్రసాదించకూడదా? విద్య యెవరి కెంతయిచ్చినా తరగదని యెవరో అన్నారు కూడా! ప్రపంచంలోని స్వార్థాన్నంతా ఒకచోట చేర్చి,

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదిన్నీ, మీ సరియైన ఐశ్వర్యమునుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము. ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగటా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. DevDutt Shastri Raj Jyotishi (WP 13) Jullundur City.

తన ఖజానాలో వున్నది కలిపి ఆ ముద్దకు ప్రాణంపోశాడా బ్రహ్మ! ఆ జీవికే 'శంకరం' అని నామకరణం చేశారా వీడి తల్లిదండ్రులు!

"ఏమిటోయ్ కొంపకాలిపోయిన వాడిలా కూర్చున్నావు?" అంటూ ఆప్యాయంగా పలకరించారు.

"ఇంకా కాలిపోలేదు," అన్నాను.

"ఇక మీదట కాలిపోయే సూచనలు కనబడుతున్నాయా?" అన్నాడు పోలీసు పోజులో.

"అవును."

"ఏమిటోయ్ సంగతి?" అన్నాడు ప్రక్కనే కూర్చుంటూ.

"సంగతులు, స్వరాలు యేమీ లేవు. ముఖ్యమైన ఒక స్నేహితుడి పెళ్ళికి ముఖ్యంగా వెళ్ళాలి. ఒక పదిరూపాయలు నీవద్దవుంటే యివ్వకూడదూ?" అన్నాను.

"ఇవ్వకూడదు!...అది గాదురా నీ తెలివి తెల్లారిపోను. నేనేమైనా వెంకటేశాన్నా కుండలు కుండలు పర్సులో వుంచుకొని తిరగడానికి," అంటూ నవ్వాడు శంకరం.

'ఆ మహానుభావుణ్ణికూడా అడిగి లేదనిపించుకున్నావ్రా" అన్నాను చిరాకుతో.

"ఎప్పుడడిగావు?"

"నిన్న మధ్యాహ్నం."

"నిన్న సాయంకాలం నాకు పాతిక రూపాయలిచ్చాడే అపిసినిగొట్టు?"

లోకవు కట్టిన టపాకాయ పేలేసరికి ఉక్కు యెగిరిపడ్డట్టుగా అదిరిపడ్డాను. వెంకటేశం నాకు లేదని శంకరానికి డబ్బు యిచ్చాడన్నమాట. అంటే శంకరం యీ కళలో నాకంటే గొప్పవాడని, మరొక రకంగా చెప్పాలంటే వాడికంటే నేను తక్కువని మరొకసారి నిరూపించాడన్న మాట.

"ఒరే శంకరం! ఈ అప్పులుచేసే కళలో నువ్వు గొప్పవాడివి. అనన్యసామాన్యుడివి. నన్ను నీ శిష్యపరమాణువుగా స్వీకరించు. తక్షణం ఒక పదిరూపాయలు లభించు మార్గం వుపదేశించు. గురుదక్షిణగా ట్వేడు మాటు, చక్కటి వాచి యిందులో యేదయినా ఒకటి యిస్తాను. అడ్వాన్సుగా అరకప్పు కాఫీ పోయించమంటావా?" అన్నాను వినయ వినమితగాత్రుణ్నై.

"పోయించుము." అన్నాడు శంకరం.

ఇద్దరం కాఫీతాగాము.

"ఇప్పుడు చెప్పండి గురుదేవా! ఒకరివద్ద అప్పుతీసుకోవాలంటే యేం చేయాలి?" అన్నాను.

"ఆ మహానుభావుడికి నువ్వు అప్పుడప్పుడూ అప్పు యిస్తుండాలి," అన్నాడు సిగరెట్టుపొగ వూదుతూ.

"ఏడ్చే ముఖం కడుక్కున్నట్లుంది! చూడుసోదరా! నిత్యం మనజేబు ఖాళీ. ఇది సత్యం. అలాంటప్పుడు ఎలా యివ్వడం?" సందేహాన్ని వెలిబుచ్చాను.

"అదేరా రహస్యం! ఎవరైనా నీ జేబులో చెయ్యిమాత్రం వున్న దినం అప్పు అడిగారనుకో. అప్పుడు నువ్వు సోలెడు ఆముదం తాగిన వాడిలా "అయ్యో! నావద్ద లేదే!" అని బికారివేషంలో ముఖారి ఆలపించకూడదు. జేబులు తడుముకొని "అరె సారీ! నాపర్సు ఇంటిలో మర్చిపోయ్యాను. సాయంకాలం యిస్తాలెండి' అని రీకుగా జవాబివ్వాలి."

"ఎలాగివ్వడంరా! మనజేబులో పిల్లి పిల్లలు పెడుతుంటే?"

"అదేరా బ్రదర్ దేవరహస్యం! ఆ సాయంకాలం ఎలాగో ఒకలాగు అష్టకష్టాలు పడి డబ్బు సంపాదించి, అలా సంపాదించావన్న రహస్యం నీవద్దే వుంచుకొని ఆడబ్బు ఆ 'బ్రదర్'కు యివ్వాలి. ఆనాటితో ఆ సోదరుడు నీకు దాసుడనుకో! అతడిజేబు నీజేబులా వున్న దినం నువ్వు అతణ్ణో పది రూపాయలు అడిగావనుకో, ఆ బ్రదర్ కూడా "యింటింటి కవళం"లో నీకు డబ్బు తెచ్చి యిస్తాడు" శంకరం నెపోలియన్ పోజులో గురూపదేశం చేశాడు.

"అంతేనా? యింకా చెప్పరా!" అన్నాను వుత్సాహంతో.

"అప్పుడే అయిపోతుందా! ఇంకా పదిహేడు పర్వాలు జేబులోనే వున్నాయి. రెండవది సావధానంగా విను. జీతం వచ్చిన దినం చేబదుళ్ళు తీర్చడం తెలివి తక్కువ అన్న మాట. కాబట్టి ఎవరి వద్దకైనా వెళ్ళి ఎంత శ్రమకయినా ఓర్చి, డబ్బుచేకూర్చి, గడువుకు ముందే బాకీ తీర్చెయ్యాలి" శంకరం అన్నాడు.

"అది సరేలేరా గురూ, ఇప్పుడు నాకు ఎమర్జంటుగా, అంటే నిల్చున్న పాటున పది రూపాయలు కావాలి. అది లభించే మార్గం వుపదేశించు" అన్నాను.

"అయితే కాగితం కలం అందుకొని చెప్పినట్లు రాయి," అన్నాడు.

శంకరం ఆజ్ఞ శిరసావహించాను.

"శ్రీ...............గారికి

'ఫలానా' నమస్కారాలు.

చాల తొందరగా వూరికి వెళ్ళవలసినపని తగిలింది. బ్యాంకులో 'డ్రా' చేసుకునే వ్యవధిలేదు. కాబట్టి లేదనకుండా యిరవై రూపాయలు పంపేది.

ఇట్లు తొందరలో మీ,

"............"

ఈ చీటీముక్కను ఆఫీసు ప్యూనుద్వారా "శ్రీ..." గారికి పంపమన్నాడు శంకరం. సైకిలుమీద వెళ్ళగుని ప్యూన్ను పంపాను. పదనిమిషాల్లో తిరిగివచ్చిన ప్యూను రెండు క్రొత్త పదిరూపాయల నోట్లు నా చేతిలో పెట్టాడు. కాలు పట్టుతప్పి కూలిపోవలసిందే కాని యెలాగో కోలుకున్నాను. ఆస్ట్రియాను జయించిన హిట్లర్లా చూశాడు శంకరం. ఆనందంతో నోట్లు మడిచి జేబులో పెట్టుకోబోయ్యాను.

"తమ్ముడూ! నీక్కావలసింది పది రూపాయలేగా! ఆ మిగిలిన పది యిలా యివ్వు నాయనా!" అన్నాడు శంకరం.

"ఇదికూడా ఒక కళారహస్యమేనట్రా?" అంటూ పదిరూపాయలనోటు వాడిచేతులో పెట్టాను. పెట్టానేగానీ పట్టుమని పదిరూపాయలు కట్టుకదలక సంపాదించి టెట్టుగా జేబులో పెట్టుకుంటున్న వాణ్ణిచూచి నాలో యీర్ష్యలాంటిది కొట్టుమిట్టాడింది.

"ఇదేపదునెనిమిదోపర్వం" అన్నాడు శంకరం

ఇద్దరం డబ్బులాగే ఆనందాన్ని చెరిసగం పంచుకొని నవ్వుకుంటూ ఆఫీసుకేసి నడిచాము. ★